https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

గురువారం / మార్చి 16 / 2023

https://vijayamdaily.com

## ఆదానీ అంశంపై

# దద్దరిల్లిన పార్లమెంట్




- బీఆర్ఎస్, విపక్షాల ఆందోళనతో వాయిదాల పర్వం
- 18 ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలో పార్లమెంట్ బయట ధర్నా
- పార్లమెంట్ నుంచి ఈడీ ఆఫీసు ఎంపీల ర్యాలీ
- ఖర్గే, నామ నేతృత్వంలో ఈడీ మిశ్రాకు లేఖ అందజేత
- అదానీ అంశంపై జేపీసీ వేయాల్సిందే : నామ నాగేశ్వరరావు డిమాండ్

2లో..

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 15(విజయం న్యూస్) :**

మూడో రోజు కూడా అదానీ వ్యవహారంపై పార్లమెంట్ దద్దరిల్లింది. అదానీ వ్యవహారంపై తక్షణమే జేపీసీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు గట్టిగా పట్టుబట్టడంతో పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించాయి. దాంతో లోక్ సభ, రాజ్యసభలో వాయిదాల పర్వం కొనసాగింది. ఈ క్రమంలో తాజాగా 18 ప్రతిపక్ష పార్టీలు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ముట్టడించేందుకు యత్నించాయి. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష నేతలపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా దాడులు చేయిస్తుందని, అదానీ లాంటి వ్యాపార వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ తో సహా 18 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పాత, కొత్త పార్లమెంట్ మధ్యలోకి వచ్చి పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అదానీ వ్యవహారంపై తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసి, నిజాలను నిగ్గు తేల్చాల్చిందేనంటూ పెద్ద పెట్టున నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పార్లమెంట్ నుంచి ఢిల్లీలోని ఈడీ ఆఫీస్కు కాలినడకన బయల్దేరారు. ర్యాలీలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఉదయం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఎంపీలు ఆ తర్వాత పార్లమెంట్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఎంపీలు, విపక్ష నేతల ర్యాలీని దృష్టిలో ఉంచుకుని ఈడీ ఆఫీస్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ర్యాలీకి అనుమతి లేకపోవడంతో వారి ర్యాలీని ఢిల్లీ పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చిన నేతలను విజయ్ చౌక్ లోనే నిలువరించారు. అయితే బారికేడ్ల ఏర్పాటు, భారీ స్థాయిలో బలగాల మోహరింపులతో ప్రతిపక్ష నేతల ర్యాలీని అడ్డుకున్నా తర్వాత లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత ఖర్గే నేతృత్వంలో ఈడీ ఎస్కే మిశ్రాను కలిసి,లేఖను అందజేశారు.



# ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు..

2లో..

- రూ.116 చెల్లిస్తే రాములోరి తలంబ్రాలు పొందే సదావకాశం
- మంత్రి పువ్వాడ సూచనల మేరకు తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- జిల్లాలో 18,586 మంది విద్యార్థులకు 17,726 మంది హాజరు
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, మార్చి 15(విజయంన్యూస్):**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమైనట్లు, మొదటి పరీక్ష జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. జిల్లాలో బుధవారం 16,023 మంది జనరల్ విద్యార్థులకు గాను 15,473 (96.57%) మంది విద్యార్థులు హాజరు, 550 (3.43%) మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 2,563 మంది ఓకేషనల్ విద్యార్థులకు గాను 2,253(87.90%) మంది విద్యార్థులు హాజరు, 310 (12.10%)మంది విద్యార్థులు, మొత్తంగా 18,586 మంది విద్యార్థులకు 17,726 మంది విద్యార్థులకు గాను 17,726 (95.37%) మంది హాజరు, 860 (4.63%) మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదుకానట్లు ఆయన అన్నారు. అంతకుముందు ఉదయం



అదనపు కలెక్టర్ టేకులపల్లి లోని న్యూ విజన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్షా నిర్వహణ సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పరీక్షా గదుల్లో తిరుగుతూ, పరీక్షా నిర్వహణ తీరుని నిశితంగా గమనించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# అదానీ అంశంపై దద్దరిల్లిన పార్లమెంట్

**మొదటి పేజీ తరువాయి..**

అదానీ లాంటి వారిపై వస్తున్న ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని, దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని ఈ సందర్భంగా లేఖలో ఈడీని కోరామని నామ చెప్పారు. ఇది ఎంతో పెద్ద కుంభకోణం.. ఆ గ్రూప్ లో ఎల్ఐసి, ఎస్బీఐ,ఇతర బ్యాంకుల పెట్టుబడులు ఉన్నాయని, ప్రభుత్వ ఆస్తుల కొనుగోలుకు ప్రభుత్వం ఒక వ్యక్తికి డబ్బు ఇస్తోంది.. గతంలో కొద్దిపాటి వ్యాపారాలు ఉన్న వ్యక్తి అనూహ్యంగా రూ.13 లక్షల కోట్లకు ఎలా ఎగబాకాడని, ఇది ఎలా సాధ్యం ? ఎవరు డబ్బు ఇస్తున్నారు.. మోదీకి, అదానీకి మధ్య ఉన్న సంబంధం ఏమిటీ? అని లేఖలో ప్రస్తావించినట్లు నామ తెలిపారు. బీఆర్ఎస్, ప్రతిపక్ష నేతల గళాన్ని కేంద్రం అణచివేస్తున్నదని నామ ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రం బేషజాలకు పోకుండా తక్షణమే అదానీ అంశంపై జేపీసీని వేసి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని నామ కోరారు. ప్రతిపక్షనేతలపై కావాలని దర్యాప్తు సంస్థల్ని పంపించడం సరికాదని, కేంద్రం తీరు మార్చుకోవాలన్నారు. అదానీ -హిండెన్ బర్గ్ అంశంపై దర్యాప్తు కోసం బీఆర్ఎస్, విపక్ష పార్టీలు పట్టుబడుతున్నా ఎందుకు వెనక్కిపోతున్నారని నామ ప్రశ్నించారు.

**పుట్టిన రోజైనా పార్లమెంట్లోనే నామ**

బుధవారం పుట్టిన రోజైన ప్పటికీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజల కోసమే పార్లమెంట్లో బంధీ అయ్యారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆయన అలుపెరగని పోరాటం చేస్తున్నారు. పుట్టిన రోజు వేడులకు దూరంగా ఉండి, పార్లమెంట్ కు హాజరై, ప్రజల కోసం ఉద్యమిస్తుండడం పట్ల సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి. కనీసం కుటుంబానికి కూడా చేరువులో లేకుండా ప్రజలే ముఖ్యమంటూ పార్లమెంట్ కు హాజరై, అదానీ అంశంపై పార్లమెంట్ సాక్షిగా ఉద్యమిస్తుండడం ప్రశంసలందుకుంటున్నారు. "నాకు ప్రజలు, దేశం కంటే ఏది ఎక్కువ కాదు.. నన్ను ఎన్నుకున్న ప్రజలకు మేలు చేయడమే తన జీవిత లక్ష్యమంటున్నారు నామ .

# ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు..



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాద్రిలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నిర్ణయించింది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్లకు చేరవేసేందుకు సన్నద్ధమవుతోంది. తలంబ్రాలు కోరుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ కార్గో పార్శిల్ కేంద్రాల్లో రూ.116 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హెూం డెలివరీ చేయనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచనల మేరకు హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో బుధవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు, సిబ్బంది ఆవిష్కరించారు. అనంతరం బిజినెస్ హెడ్ (లాజిస్టిక్స్) పి.సంతోష్ కుమార్‌కు రూ.116 చెల్లించి రశీదును ఆయన స్వీకరించారు. తొలి బుకింగ్ చేసుకుని తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. "భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలకు ఎంతో విశిష్టత ఉంది. నియమ నిష్టలతో ధాన్యాన్ని గోటితో ఒలిచి తీసిన కోటి బియ్యం గింజలను తలంబ్రాలుగా ఎన్నో ఏళ్లుగా కల్యాణంలో ఉపయోగిస్తున్నారు. విశిష్టమైన ఆ తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని గత ఏడాది టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ ప్రయత్నానికి మంచి స్పందన వచ్చింది. తమ సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకున్నారు. గత ఏడాది దాదాపు 89 వేల మంది భక్తులకు తలంబ్రాలను అందజేశాం. తద్వారా రూ.71 లక్షల రాబడి వచ్చింది. గత ఏడాది డిమాండ్ దృష్ట్యా ఈ శ్రీరామ నవమికి భద్రాద్రిలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవ తలంబ్రాలను కోరుకునే భక్తులకు అందజేయబోతున్నాం. ఈ సారి రాములోరి కల్యాణంతో పాటు 12 ఏళ్లకో సారి నిర్వహించే పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహెూత్సవం జరగనుంది. భద్రాద్రిలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలి. విశిష్టమైన రాములోరి కల్యాణ తలంబ్రాలను పొందాలి." అని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ గారు కోరారు. రాష్ట్రంలోని అన్ని టీఎస్ఆర్టీసీ కార్గో పార్శిల్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఈ సేవలను పొందాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగ ఫోన్ నంబర్లు 9177683134, 7382924900, 9154680020ను సంప్రదించాలన్నారు. తమ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు భక్తుల వద్ద కూడా ఆర్డర్‌ను స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ



చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పురుషోత్తం, వినోద్ కుమార్, మునిశేఖర్, సీపీఎం కృష్ణకాంత్, సి.టి.ఎం (ఎం అండ్ సి) విజయ్‌కుమార్, సీఎంఈ రఘునాథ రావు, సీఎఫ్ఎం విజయ పుష్ప, నల్లగొండ ఆర్ఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నామకు రాష్ట్రపతి, సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుకు పెద్ద ఎత్తున జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు ప్రముఖులు బుధవారం నామకు ప్రత్యేక సందేశాలు పంపారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము నామకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సందేశం పంపారు. భగవంతుడు మంచి ఆరోగ్యం, ఆనందం ఇవ్వడంతో పాటు అనేకేళ్ళు దేశానికి నిరంతరం అంకితభావంతో సేవా చేయాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.అలాగే తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కూడా నామకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజలకు సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సీఎం కేసీఆర్ తన సందేశంలో పేర్కొన్నారు. భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా ప్రత్యేక సందేశంలో నామ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు నామకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సందేశాలు పంపారు.



# సుజాతనగర్ మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**(సుజాతనగర్-విజయంన్యూస్):**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని నాయికల గూడెం, సింగభూపాలెం, పాత అంజనాపురం, చిమ్నా తండా, కొత్త అంజనాపురం, మేడేపల్లి, వేపలగడ్డ, సుజాతనగర్, మంగ్రి తండా, సీతంపేట బంజర తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పలు శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. ఆశీర్వాదాలు అందించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట ఊకంటి గోపాల్ రావు, లింగం పిచ్చి రెడ్డి, ఆళ్ల మురళి, తూము చౌదరి, తాండ్ర నాగబాబు, చీకటి కార్తీక్, కొప్పుల రాజశేఖర్ రెడ్డి, ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, చిమాట నాగేశ్వరరావు, ఎం.ఎన్. రెడ్డి, చింత నాగరాజు, దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, నిరంజన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, మాధవ్, తెపర్ల దుర్గరావు, బన్నీ వికాస్, గౌస్, ఆడేపు పండు, అజయ్, బూరుగు సతీష్, కృష్ణ, నాగేంద్రబాబు, నాగరాజు, గోగుల ప్రేమ్ కుమార్, కుంచెం వెంకటేశ్, మహేశ్, ఉపేందర్, ప్రశాంత్, వీర బాలయ్య, నరేంద్ర, గోపి, స్టాలిన్, ప్రవీణ్, కొత్తగూడెం నియోజకవర్గ పీఎస్ఆర్ యూత్ సభ్యులు ఉన్నారు.



# నేలకొండపల్లిలో భట్టి పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)**

ఈనెల 16 నుంచి జూన్ వదరకు 91 రోజులు 39 నియోజకవర్గంలో జరుగునున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం కావాలని నేలకొండపల్లి పట్టణంలో ఉత్తేరేశ్వరాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,మండల కాంగ్రెస్ నాయకులు పాలడుగు అప్పారావు, రుషికేశ్,మేళ్ళచెరువు నాగేశ్వరరావు,తుళ్ళూరి కోటయ్య,సుడేపోంగు వెంకన్న, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్,యాతాకుల శ్రీనాథ్, లంజపల్లి వీరబాబు,పెద్దపాక ముత్తయ్య,కాసాని వెంకటేష్,మెట్టెల వినోద్,దాసోజు దిలీప్, కుమ్మరకుంట్ల రాముడు, రంగు ఉపేందర్, ఉమ్మగాని విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# పండుగ వాతావరణంలో ఘనంగా నామ పుట్టిన రోజు వేడుకలు

- జన హృదయ నేత నామ : వక్తలు
- భారీగా రక్తదానం శిబిరం
- అన్నదానానికి పెద్ద ఎత్తున హాజరు
- నామ సేవా సమితి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం – హెల్మెట్ల పంపిణీ




**ఖమ్మంప్రతినిధి, మార్చి 15(విజయంన్యూస్) :**

జనహృదయ నేత నామ నాగేశ్వరరావు అని పలువురు వక్తలు కొనియాడారు. నిత్యం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నామ ప్రజలతో మమేకమై పని చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో ఉత్సాహపూరితంగా అత్యంత శోభాయమానంగా పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్లో భారీగా తరలి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు మధ్య కేక్ ను కట్ చేసి నామా నాగేశ్వరరావు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంపీ గా ఢిల్లీలో పార్లమెంట్ లో ఉన్న ఆయన మనసంతా ఖమ్మం ప్రజల గురించే ఆలోచిస్తూ ఉంటుందని అన్నారు. తన తండ్రి గారైన నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ట్యాంకర్లను గ్రామాలకు పంపించి, ప్రజలకు మంచినీటిని సరఫరా చేసిన ఘనత నామాది అన్నారు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రజా నాయకుడు లభించడం ఖమ్మం జిల్లా ప్రజల అదృష్టమని, రానున్న కాలంలో నామకు అండగా ఉండి మళ్లీ గెలిపించుకొని, మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ వై. వరప్రసాద్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నర్సయ్య యాదవ్, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు వీరన్న, కార్పొరేటర్ బుడిగం శ్రీను, నాయకులు పోట్ల శ్రీను, బత్తుల శ్రీనివాసరావు, తన్నీరు రవి, మోరంపూడి ప్రసాద్, వాకదాని కోటేశ్వరరావు, గోడ్డేటి మాధవరావు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యం, ఫీడ్ ద నీడ్ స్వఛంద సంస్థ చైర్మన్ గారపాటి అనురాధ, దిశ కమిటీ సభ్యురాలు చింతల చెర్వు లక్ష్మీ, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ నుంచి మేదరమెట్ల స్వరూపారాణి, రాములమ్మ, తదితరులుతో పాటు నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల క్రిష్ణప్రసాద్ పాల్గొన్నారు.

**–భారీ ఎత్తున రక్తదాన శిబిరం**

ఈ సందర్భంగా తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా 265 మందికి పైగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి, రక్తదానం చేశారు.




**హెల్మెట్ల పంపిణీ**

నామ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు .గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించిన అనంతరం డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. అలాగే హెల్మెట్లను రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఉచితంగా ద్విచక్ర వాహనదారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఈ పరీక్ష పేపర్ లీకేజీ బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**–యస్‌యఫ్, ఐడివైయఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన, ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)**




ఏఈ పరీక్ష పేపర్ లీకేజీ బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని,నైతిక బాధ్యత వహిస్తూ టి.యస్.పి.యస్.సి బోర్డు ఛైర్మెన్ రాజీనామా చేయాలని డి.వై. యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు తుడుం. ప్రవీణ్‌లు డిమాండ్ చేశారు. ఏఈ పరీక్ష పేపర్ లీకేజీ బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్. డి.ఓ ఆఫీస్ సెంటర్‌లో యస్‌యఫ్ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతతో నిరసన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత అనేక ఇబ్బందులు పడుతూ ఉద్యోగాల సాధనకోసం వేల రూపాయలు ఖర్చు చేసి సిద్ధం అవుతుంటే,మరోవైపు పేపర్ లీకేజీలు చేస్తూ తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రూప్1 ఫిలిమ్స్ పరీక్ష పేపర్ కూడా లీకేజీ అయినట్లు ఆరోపణలు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలని,నైతిక బాధ్యత వహిస్తూ టి.యస్.పి.యస్.సి బోర్డు ఛైర్మెన్ రాజీనామా చేయాలని,బోర్డుని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు.భవిష్యత్ లో జరిగే పరీక్షలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా జరిపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యస్. యఫ్. ఐ,డి.వై.యఫ్.ఐ యకులు, నిరుద్యోగులు ప్రేమ్ కుమార్, గోవర్ధన్, శభాష్ రెడ్డి, తరుణ్, వీరేందర్, మురళి, కళ్యాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టని మంత్రి

- కుక్కకాటు బాధితులకు అందని ఎక్స్ గ్రేషియా
- ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యం చేస్తున్న వైనం
- పురానీ తండాలో బాధితులకు పరామర్శించిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావేద్



**రఘునాథపాలెం, మార్చి15(విజయంన్యూస్):**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ చిన్నారులపై కోతులు, కుక్కలు యధేచ్ఛగా దాడిచేస్తున్న.. ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులు, ఆయన మంత్రివర్గం సభ్యులు అందరూ అన్ని రకాల స్కాములు చేస్తూ బిజీగా ఉంటున్నారు. మొన్నటికి మొన్న హైదరాబాద్ లో కుక్కల దాడిలో ఒక చిన్నారి మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. మరొపక్క కోతులు దాడులు.. తాజాగా మన ఖమ్మం జిల్లాలో కూడా ఇలాంటి దురదృష్టకర ఘటన జరగం బాధాకరం. ప్రభుత్వ వ్యవస్థలు నిర్వీర్యం కావడంతోనే ఖమ్మం నగర పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నాయని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తీవ్ర ఆరోపణలు చేశారు. మూడేళ్లుగా అంగన్ వాడీల్లో టీచర్లు లేకపోవడం వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పురానీ తండాలో ఇటీవల కుక్కల దాడిలో మరణించిన చిన్నారి భరత్ కుటుంబ సభ్యులను ఆయన బుధవారం నాడు పరామర్శించారు. కుక్కల కరవడంతో రేబిస్ వ్యాధ ఇసోకి భరత్ మరణించడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భరత్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందించారు. కుక్కలదాడిలో చిన్నారి భరత్ మరణించిన తరువాత కూడా ఆ కుటుంబాన్ని పరమార్శించేదుకు స్థానిక మంత్రికి సమయం లేదని ఏద్దేవా చేశారు. అనుచరుల అవినీతికి మద్దతిస్తూ.. కొండలు, గుట్టలు తవ్వేసే పనిలో బిజీగా ఉన్న మంత్రి పువ్వాడకు ప్రజల కష్టాలు, ఇబ్బదులు కనిపించవని వ్యంగ్యంగా విమర్శించారు. మనీసం మండల స్థాయి అధికారులు కూడా భరత్ కుటుంబాన్ని చూసేందుకు రాకపోవడం విచారకరమని అన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు రాజకీయాలు చూడకుండా సహాయం చేయాలని మంత్రికి జావేద్ హితవు పలికారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం, డబుల్ బెడ్ రూమ్ ఇంటిని అందించాలని జావేద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**అవినీతిలో 10 శాతం ఖర్చు పెట్టినా..**

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగర పరిసరాల్లో కొండలు, గుట్టలు.. సహా పకృతి వనరులను దోచేస్తున్నాడు. ఆయన దోచేసిన ప్రకృతి సంపద ఖరీదు రూ. 500 కోట్ల వరకూ ఉంటుందని ఒక అంచనా మాత్రమే. ఆయన చేసిన అవినీతిలో కనీసం 10 శాతం అయినా.. దళిత గిరిజన తండాల్లో ఖఱ్చు పెట్టినా ప్రజలకు మేలు జరిగేదని జావేద్ అన్నారు. మంత్రిగారు ఒకవైపు ప్రకృతి వనరులు దోచేస్తే.. మరోవైపు గ్రామ పంచాయితీలకు వచ్చే నిధులను కూడా దారి మళ్లిస్తున్నారు. దీంతో గ్రామ పంచాయితీలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయి. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించలేని దైన్య స్థితిలో ఉన్నాయి. దీనికంతటికీ మంత్రి చేస్తున్న అవినీతి అక్రమాలే కారణం. ఖమ్మం నియోజకవర్గంలోని గ్రామ పంచాయితీలన్నింటికి కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని జావేద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జావేద్ తో పాటుగా.. కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ కన్వీనర్ భూర్య బాలాజీనాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెంటాల ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జీ ఏలూరి రవికుమార్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి మార్చి(15 విజయం న్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన జంగా వెంకటరెడ్డి – నాగమణి దంపతుల కుమారుడు జంగా నవీన్ రెడ్డి – ప్రతిమ ల వివాహా కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితోపాటు గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో నూతన వధూవరరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగా వెంకటరెడ్డి.నాగమణి. మేకల మల్లికార్జున్. ఎస్.కె పాషా. లాలు తదితరులు పాల్గొన్నారు.పండితాపురం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా సభ్యులుగా రాయల భాస్కర్

**కామేపల్లి మార్చి15 (విజయం న్యూస్)**



ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా సభ్యులుగా జాస్తుపల్లి గ్రామానికి చెందిన కామేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కర్ నియమిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య అంగీకారము తెలుపుతూ సంఘ నిర్మాణం కోసం పట్టుదలతో వడ్డెరను ఎస్టీలు కలిపే వరకు సంఘానికి కృషి చేయాలని అందుకు ఆయన సేవలను సంఘం పూర్తిగా వినియోగించుకుంటుందని సంఘంలోకి వచ్చినందుకు ఆయన అభినందిస్తున్నాము శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

# ఆర్ఎంపీలకు ప్రధమ చికిత్సలపై అవగాహన సదస్సు



**అశ్వాపురం, మార్చి 15, (విజయం న్యూస్)**

మండల పరిధిలోని ఆర్ఎంపి, పీఎంపీలకు ప్రాథమిక చికిత్సలపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇంజక్షన్లు, స్థాయికి మించి వైద్యం చేయరాదని అన్నారు. తమ పరిధిలో అంటూ వ్యాధులను గుర్తించినట్లయితే ఆర్ఎంపీలు, పీఎంపీలు వెంటనే వైద్య సిబ్బందికి గాని, డాక్టరుకు గాని తెలియజేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిడి కన్సల్టెంట్ కృష్ణయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్, ఎంటిఎస్ అరుణ్ బాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**అశ్వాపురం, మార్చి15, (విజయం న్యూస్)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ నవీన్ పర్యవేక్షణలో బుధవారం ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని అధికారులు చెప్పడంతో విద్యార్థులు సకాలంలో పరీక్ష హాల్లోకి చేరుకున్నారు. పరీక్షా కేంద్రంలో మెడికల్ వైద్యులు వైద్య సిబ్బంది, వాహనాన్ని అందుబాటులో ఉంచారు. పరీక్ష సెంటర్ మొత్తాన్ని శానిటైజేషన్ చేశారు. మొదటి సంవత్సరం పరీక్ష రాసే విద్యార్థులు 130 మందికి 120 మంది హాజరయ్యారు పది మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు చీఫ్ సూపరిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ తెలిపారు. అశ్వాపురం ఎస్ఐ సముద్రాల జితేందర్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ సెంటర్ లోకి సెల్ ఫోన్లు, డిజిటల్ వాచ్, బ్లూటూత్, ట్యాబ్ లు తదితర డిజిటల్ పరికరాలకు తీసుకెళ్లకుండా ప్రతి విద్యార్థిని తనిఖీ చేశారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉండటంతో భారీ బందోబస్తు నిర్వహించారు.




# ఎంపీ నామాకు ఎంపీపీ దొడ్డ జన్మదిన శుభాకాంక్షలు

**తల్లాడ మార్చి 15 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంపీపీల ప్రజాప్రతినిధులు అందరి సమక్షంలో ఢిల్లీలో ఘనంగా జరిగాయి. తొలుత నామా చేత కేక్ కట్ చేయించారు.అందరూ ఒకరికొకరు మిఠాయిలు పంచుకొన్నారు. ఈ సందర్భంగా తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ప్రియతమ నేత భవిష్యత్తులో మంచి ఉన్నతమైన పదవులు పొంది ప్రజాసేవలో నిత్యం గడపాలని ఆయన నేతృత్వంలో పనిచేయడానికి మేమంతా సంసిద్ధంగా ఉన్నామని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి నామాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ఏన్కూరు, మార్చి 15 (విజయం న్యూస్)**

తొలి రోజు బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణ గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం మొదటి సంవత్సరం 482మంది విద్యార్థులకు గాను నాలుగు461 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 21 మంది విద్యార్థులు పరీక్షకు గైరాజరైనారు. చీఫ్ సూపర్ ఇండెంట్లుగా టి. శ్రీనివాసరెడ్డి, జి సుందర్రావు డిపార్ట్మెంటల్ అధికారులుగా కే శ్రీనివాసరావు, డి శ్రీహరి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాలు వద్ద 144 సెక్షన్ విధించారు



# ఏన్కూర్‌లో ఘనంగా ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**ఏన్కూర్, మార్చి 15 (విజయం న్యూస్)**

ఏన్కూరు జడ్పిటిసి బాదావత్ బుజ్జి ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జెడ్పిటిసి బాదావత్ బుజ్జి మాట్లాడుతూ..జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషిచేసిన మహా నాయకుడు నామ నాగేశ్వరరావు అని అన్నారు జన హృదయ నేత, పేదల పెన్నిధి, నిత్య కృషివలుడు నామ నాగేశ్వరరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశ జిల్లా కమిటీ సభ్యుడు బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నామ వెంకయ్య, మోహన్ రావు, బాబు, సిహెచ్ కోటేశ్వరరావు, ఏరువా నవీన్, రైలు, శంకర్, నాగరాజు, సాయి, సురేష్, జుంకీలాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వి6, వెలుగు ఛానెళ్ళై ఆంక్షలు అప్రజాస్వామికం

## గళమెత్తిన జర్నలిస్టులు...అంబేద్కర్కు వినతిపత్రం

**(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్)**



వి6-వెలుగు దినపత్రిక, వి6 ఛానెళ్ళై బీఆర్ఎస్ పార్టీ విధించిన ఆంక్షలపై భద్రాచలంలో జర్నలిస్టులు బుధవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సాధన పార్టీగా బీఆర్ఎస్ చేయాల్సిన పనేనా ఇదీ...? అంటూ నిలదీశారు. ఈమేరకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, కలానికి సంకెళ్లు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు, తక్షణమే బీఆర్ఎస్ తన ఆంక్షలు ఎత్తివేయాలంటూ నినాదాలు చేశారు. తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన వి6 ఛానెల్ ఆ రోజున ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులపై బీఆర్ఎస్ సర్కారు ఉక్కుపాదం మోపాలని చూడటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న పత్రికలు, ఛానెళ్లపై పగబట్టడం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ టౌన్ సెక్రటరీ ఆకోజు సునీల్కుమార్, గ్రీన్ భద్రాద్రి నాయకులు పెరుమరాజు తిరుమలరావులు కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు. అప్రజాస్వామిక చర్యలను వెంటనే ఉపసంహరించుకోవడాలని సూచించారు. సీనియర్ జర్నలిస్టులు బివి రమణారెడ్డి, చారుగుళ్ల రమేష్, తోకల నాగేశ్వరరావు, పోకల శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సోమరౌతు శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, రవికుమార్, పిల్లి రాజు, దిలీప్ కుమార్బాబు, ఎర్రంశెట్టి కృష్ణ, బందు కిరణ్, లక్ష్మీకాంత్, జయరాం, క్రాంతికుమార్, రంజిత్, రాజాకిరణ్, జి.శ్రీనివాసరావు, పందిళ్లపల్లి వెంకటేశ్వరరావు, సాయి కౌశిక్, సుధీర్, నవీన్, సంపత్,హన్మంతు పాల్గొన్నారు.